# Eenadu

## గ్రూపు-I (2011) ప్రధాన పరీక్షలకు 34.65% మంది హాజరు

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూపు-1 (2011) ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. సుప్రీంకోర్టు ఆదేశాల్ని అనుసరించి ఈ నెల 14 నుంచి 24 వరకు ఈ పరీక్షలు జరిగాయి. హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో ఈ పరీక్షల్ని నిర్వహించారు. 8,760 మంది అభ్యర్థులకుగాను 34.65% మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని ఏపీపీఎస్సీ కార్యదర్శి వైవీఎస్‌టీ శాయి శనివారం తెలిపారు.